జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట









## విద్యాతోనే సమాజంలో...
# సమూల మార్పు

-విద్య వైద్యానికే మా ప్రభుత్వం అధిక ప్రాధాన్యత
-రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ, కుటుంబ సంక్షేమ, శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహ



నాగర్ కర్నూల్ జనవరి 19 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)

విద్యాతోనే సమాజంలో సమూల మార్పు చెందడం ఖాయమని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పేర్కొన్నారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గంలోని మున్సిపాలిటీలో సోమవారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ, కుటుంబ సంక్షేమ, శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహ, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్,

-మిగతా 2లో..



## మహిళలకు వడ్డీలేని రుణాలు, ఇందిరమ్మ చీరల
# పంపిణీ వేగవంతం

రెండు రోజుల్లో పంపిణీ పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి




2లో

## గణతంత్ర దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు

### జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్



**గద్వాల జనవరి 19(ప్రజా జ్యోతి ప్రతినిధి):** గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గద్వాల

-మిగతా 2లో..

## పోలీస్ ప్రజావాణి ఫిర్యాదులను
# త్వరగా పరిష్కరించాలి

నాగర్ కర్నూల్ :19 జనవరిప్రజా జ్యోతి సోమవారం పోలీస్ ప్రజావాణి కార్యక్రమంలో తగున్యాయం గురించి రెండు ఫిర్యాదులు వచ్చాయని పోలీస్ పిఆరచవతీతీచ అధికారులు తెలిపారు.జిల్లాఎస్పీడా.సంగ్రామ్ సింగ్ పాటిల్ స్వయంగా మాట్లాడివారి సమస్యలను అడిగితెలుసుకుని ఫిర్యాదులు స్వీకరించారు.అనంతరం సంబంధిత పోలీసు అధికారులకు ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలని.



# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం

- మహిళల ఆర్థిక ఉన్నతే తెలంగాణ ప్రగతికి బాట
- రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి



2లో

### విద్యాతోనే సమాజంలో...

# సమూల మార్పు

ఇతర ప్రజాప్రతినిధులు అధికారులతో కలిసి తో వివిధ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు, అనంతరం ఎండబెట్ల వద్ద హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి 10 కోట్లతో నిర్మించనున్న హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన, రెండు కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన, 1 కోటి ఐదు లక్షల 50 వేల రూపాయలతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తరగతి గదులను ప్రారంభించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవనాలకు 9 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న నూతన కళాశాల భవనానికి శంకుస్థాపన, నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలో 10, కోట్ల రూపాయలతో సి.సి రోడ్ల పనులకు శంకుస్థాపన, పట్టణంలో డ్రైనేజ్ వ్యవస్థకు 10, కోట్ల రూపాయలతో శంకుస్థాపన, 3 కోట్ల, 14 లక్షల 60 వేల రూపాయల, వ్యయంతో పట్టణ పరిధిలోని కేసరి సముద్రం మినీ ట్యాంక్ బండ్ అధునాతన అభివృద్ధికి పనులకు శంకుస్థాపన పనులను ప్రారంభించారు. తదనంతరం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ, చదువే సమాజంలో మార్పుకు నాంది పలుకుతుందని, అందుకే రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని, విద్య ద్వారా ప్రజల్లో అవగాహన పెరిగి, సామాజిక-ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని మంత్రి దామోదర్ రాజనర్సింహ ఈ సందర్భంగా తెలిపారు. పాఠశాలల మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఉపాధ్యాయుల నియామకం, ఆధునిక సాంకేతికతను విద్యలో వినియోగించడం వంటి చర్యల ద్వారా విద్యా ప్రమాణాలను మెరుగుపరుస్తున్నామని మంత్రి వెల్లడించారు. విద్యా రంగం ద్వారా భవిష్యత్తు తరాలకు బలమైన పునాది వేయగలమని, అదే రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి దోహదపడుతుందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడంతో పాటు ప్రతి పేదవాడి ఆరోగ్యాన్ని కాపాడటమే ముఖ్య ఉద్దేశంగా పనిచేస్తోందని, అందుకు అనుగుణంగానే రాష్ట్రంలో విద్యా, వైద్య రంగాల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. విద్యా రంగంలో మౌలిక వసతుల కల్పన, నాణ్యమైన బోధనపై దృష్టి సారించడంతో పాటు, వైద్య రంగంలో పేదలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి పేర్కొన్నారు. విద్య, వైద్య రంగాల బలోపేతమే రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి పునాదిగా నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు. విద్య ద్వారా భవిష్యత్ తరాలకు బలమైన పునాది వేయడంతో పాటు, విద్యా సంస్థల అభివృద్ధి, నాణ్యమైన బోధన, అలాగే ప్రభుత్వ ఆసుపత్రుల్లో సౌకర్యాల విస్తరణ ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే దిశగా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని, వైద్య రంగాన్ని బలోపేతం చేసి ప్రతి పేదవాడికి మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

ప్రజల ఆరోగ్యం ప్రభుత్వానికి అత్యున్నత ప్రాధాన్యమని తెలిపారు. రాష్ట్రంలో 109ట్రామా కేంద్రాల నిర్మాణం చేశామని, వృద్ధ తల్లిదండ్రుల కోసం 37,ప్రణామ్ కేంద్రాలు స్థాపించామని, అన్నారు. రాష్ట్రంలో 200కోట్లతో 105 ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు నిర్మిస్తున్నామన్నారు. న్యూట్రిషన్ ఆహారం, స్కిల్ ఎడ్యుకేషన్ విధానం కావాలన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సైతం మెరుగైన వైద్య సదుపాయాలు అందుబాటులోకి తీసుకువస్తామని, చేపట్టిన అభివృద్ధి పనులు నిర్ణీత గడువులో పూర్తి చేసేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశామని పేర్కొన్నారు.

విద్యార్థులతో మంత్రి ముఖాముఖి అంతకుముందు పలువురు విద్యార్థులతో మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖాముఖిగా మాట్లాడారు. జీవితంలో ఏమి





సాధించాలనుకుంటున్నారు, ఎలాంటి లక్ష్యాలతో ముందుకు సాగుతున్నారన్న అంశాలపై విద్యార్థులను ప్రశ్నిస్తూ వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ లక్ష్యాలను వివరించారు. ఐఏఎస్?, డాక్టర్లు, ఇంజనీరింగ్? రంగం, ఆర్మీ, నేవీ వంటి ఉన్నత స్థానాల్లో రాణించేందుకు పోటీపడుతున్నామని తెలిపారు.ఎంపీ డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో కొనసాగుతున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని తెలంగాణ నాలుగు కోట్ల మంది ప్రజలే నడిపిస్తున్నారని నాగర్?కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి అన్నారు. ప్రజల ఆశయాలు, ఆకాంక్షలకు అనుగుణంగానే ప్రభుత్వం విధానాలు అమలు చేస్తోందని ఆయన పేర్కొన్నారు. బస్సులో ప్రయాణం చేశారని.. ఒక యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ 2500 కోట్ల రూపాయలతో అత్యాధునిక వసతులతో పాఠశాలలను నెలకొల్పుతున్నట్లు అదే విధంగా వంగూరు మండలంలో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లను ఏర్పాటు చేస్తున్నదని తెలిపారు.

స్థానిక ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేశ్ రెడ్డి మాట్లాడుతూ. నాగర్ కర్నూల్ జిల్లాను విద్యా హబ్బుగా తీర్చిదిద్దాలని ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం నాగర్ కర్నూల్ పట్టణంలో విద్యాసంస్థలను నెలకొల్పుతున్నట్లు స్థానిక ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద విద్యార్థుల విద్యకు ఎంతైనా ఖర్చు పెట్టేందుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి తెలిపారు. నాగర్?కర్నూల్ నియోజకవర్గంలో గత రెండు సంవత్సరాలలో సుమారు వెయ్యి కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు, నాగర్‌కర్నూల్ నియోజకవర్గాన్ని విద్యా హబ్‌గా మార్చే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వెల్లడించారు. ముఖ్యమంత్రితో చర్చించి త్వరలోనే నాగర్?కర్నూల్ నియోజకవర్గానికి ఇంజినీరింగ్ కళాశాలను తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నామని ఎమ్మెల్యే రాజేశ్ రెడ్డి వివరించారు.అచ్చంపేట ఎం?ఎల్?ఏ వంశీ కృష్ణ గారు మాట్లాడుతూ ... మా ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం , విద్యా , వైద్యం మీద ప్రత్యేక శ్రద్ధ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారు చూపెడ్తున్నారు. విధ్యార్థులకు నాణ్యమైన విద్య ను అందించాలని మా ప్రభుత్వం ఆశిస్తుంది. భారత దేశ నిర్మాణం అంతా తరగతి గదిలో ఉంది అని అధివిధంగా విద్యార్థులు మంచిగా చదివి ఉన్నత స్థానంలో ఉండాలని , మీ తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని కోరారు. మా ప్రభుత్వం విద్య , వైద్య , వ్యవసాయ , మహిళ సంక్షేమ పథకాలకు అన్నింటికీ మా ప్రభుత్వం అండగా ఉంటుందని తెలియజేశారు. నియోజక

నాగర్ కర్నూల్ పట్టణంలోని 245 మంది మహిళా సంఘాల సభ్యులకు 7 కోట్ల 80 లక్షల 324 వడ్డీ లేని రుణాల చెక్కును మహిళా సంఘాల సభ్యులకు మంత్రి, ఎంపీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ కలెక్టర్ అందజేశారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపకులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, విద్యార్థులు పట్టణ ప్రజలు మహిళా సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

## కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం

వనపర్తి ప్రతినిధి, జనవరి 19 (ప్రజా జ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. వనపర్తి పట్టణంలో సోమవారం నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాలు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయడంతో పాటు, 2023--24, 2024--25 సంవత్సరాలకు సంబంధించి 529 స్వయం సహాయక సంఘాలకు రూ.1.60 కోట్ల వడ్డీ లేని రుణాలు మంజూరు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి సంకల్పంతో మహిళలకు వడ్డీ లేని రుణాల పథకం అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. రుణాలు తీసుకున్న సభ్యురాలు మరణిస్తే రుణమాఫీతో పాటు కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తామని చెప్పారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి మాట్లాడుతూ మహిళల ఆర్థిక ఉన్నతే రాష్ట్ర ప్రగతికి మార్గమన్నారు.



ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500 గ్యాస్ సిలిండర్, వడ్డీ లేని రుణాలు వంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనారెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు

## గణతంత్ర దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు



పోలీస్ పరేడ్ మైదానంలో జరిగే రిపబ్లిక్ డే వేడుక సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఆయా శాఖల వారీగా అధికారులకు సూచనలను ఇచ్చారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అట్టహాసంగా వేడుకలు జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు.వివిధ వర్గాల వారి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా సమగ్ర వివరాలతో జిల్లా ప్రగతి నివేదిక రూపొందించాలని ఆదేశించారు.ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందించేందుకు గాను శాఖల వారీగా పరిమితితో కూడిన ప్రతిపాదనలు పంపించాలని అన్నారు.సమర్థవంతంగా విధులు నిర్వహించిన సిబ్బందికి ప్రాధాన్యతనిస్తూ పేర్లను ప్రతిపాదనల రూపంలో సిఫార్సు చేయాలని అధికారులకు సూచించారు.గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా దేశభక్తిని చాటేలా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని జిల్లా విద్యా శాఖ అధికారికి సూచించారు.ప్రథమ చికిత్స కిట్ అందుబాటులో ఉంచాలని డీఎంహెచవతీతీచను ఆదేశించారు.ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రోటోకాల్ ను పాటిస్తూ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ,అడిషనల్ ఎస్పీ శంకర్ నాయక్,ఆర్డీవో అలివేలు,కలెక్టరేట్ ఏ ఓ భూపాల్ రెడ్డి,వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

### మహిళలకు వడ్డీలేని రుణాలు, ఇందిరమ్మ చీరల

# పంపిణీ వేగవంతం

మహబూబ్?నగర్, జనవరి 19 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మున్సిపాలిటీ పరిధిలో పట్టణ స్వయం సహాయక సంఘాల మహిళలు, అలాగే మహిళా సంఘాల్లో సభ్యులుగా లేని మహిళలకు వడ్డీలేని రుణాలు, ఇందిరమ్మ చీరల పంపిణీని రానున్న రెండు రోజుల్లో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. మహిళా సంఘాల్లో సభ్యులుగా లేని మహిళలకు రేషన్ కార్డును ప్రామాణికంగా తీసుకుని ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయాలని స్పష్టం చేశారు. పురపాలక సంఘాల్లో మహిళలకు వడ్డీలేని రుణాలు, ఇందిర మహిళ శక్తి చీరల పంపిణీ అంశాలపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ, సీతక్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సెర్ప్ సీఈఓ దివ్య, సిడిఎంఎ టీకే శ్రీదేవి పాల్గొన్నారు. మహబూబ్?నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయ వీసీ సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, డీఆర్?డీఓ నర్సింహులు, మున్సిపల్ కమిషనర్లు వీడియో కాన్ఫరెన్స్?లో పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ఇందిర మహిళ శక్తి చీరల పంపిణీపై జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. తొలి విడతగా రాష్ట్రవ్యాప్తంగా చీరల అందుబాటు, సరఫరాను అనుసరించి 67 మున్సిపాలిటీల్లో పంపిణీ చేపట్టినట్లు, అన్ని మున్సిపాలిటీల్లో 18 సంవత్సరాలు నిండిన మహిళలకు చీరల పంపిణీ కొనసాగుతుందని ఉప ముఖ్యమంత్రి, మంత్రులు వెల్లడించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, చీరల పంపిణీ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. స్థానిక శాసన సభ్యులను భాగస్వామ్యులను చేసి మహిళలకు వడ్డీలేని రుణాలు, ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టాలని, పంపిణీ చేసిన చీరలకు తప్పనిసరిగా అక్విటెన్స్ తీసుకోవాలని ఆదేశించారు.

భూత్పూర్ మున్సిపాలిటీకి డీఆర్?డీఓ నర్సింహులు, దేవరకద్ర మున్సిపాలిటీకి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామిరెడ్డిలను ప్రత్యేక అధికారులుగా నియమిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం స్వయం సహాయక సంఘాల్లో సభ్యులు కాని మహిళలకు చీరల పంపిణీకి రేషన్ కార్డును ప్రామాణికంగా తీసుకోవాలని స్పష్టం చేశారు. పంపిణీ ప్రక్రియ సజావుగా సాగేందుకు వార్డు వారీగా సిబ్బందికి విధులు కేటాయించి, రెండు రోజుల్లో కార్యక్రమాన్ని పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# రోడ్డు ప్రమాదాల నివారణపై దృష్టి

## Arrive Alive కార్యక్రమంలో ధన్వాడ ఎస్ఐ రాజశేఖర్




**ధన్వాడ జనవరి 19 (ప్రజా జ్యోతి)**
నారాయణపేట జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాలను తగ్గించాలనే లక్ష్యంతో చేపట్టిన "ఆరైవ్అలైవ్ "అరైవ్అలైవ" అవగాహనా కార్యక్రమాన్ని ధన్వాడ పట్టణంలో ఘనంగా నిర్వహించారు ఈ అవగాహనా సదస్సును ధన్వాడ ఎస్ఐ రాజశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించగా వాహనదారులు ఆటో డ్రైవర్లు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారుఈ సందర్భంగా ఎస్ఐ రాజశేఖర్ మాట్లాడుతూ రోజురోజుకు రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయని ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల విలువైన ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి మాత్రమే బైక్ నడపాలని హెల్మెట్ లేకుండా వాహనం నడపడం ప్రాణాంతకమని స్పష్టం చేశారు ప్రమాదం జరిగితే ప్రాణం పోయిన వ్యక్తి కుటుంబం తీవ్ర ఆర్థిక మానసిక కష్టాల్లో కూరుకుపోతుందని చివరకు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందని చెప్పారుహెల్మెట్ ధరించడం వల్ల సుమారు 75 శాతం వరకు ప్రాణాలు కాపాడుకునే అవకాశం ఉంటుందని శాస్త్రీయ అధ్యయనాలు సూచిస్తున్నాయని తెలిపారు కావున యువతతో పాటు ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని పిలుపునిచ్చారుఅలాగే ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా యూనిఫామ్ ధరించాలని ఇది ప్రయాణికులకు భద్రతా భావన కల్పించడంతో పాటు ట్రాఫిక్ క్రమశిక్షణను మెరుగుపరుస్తుందని అన్నారుకార్ నడిపే వారు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని సీట్‌బెల్ట్ ధరించడం వల్ల ప్రమాదాల సమయంలో ప్రాణనష్టం తీవ్రత తగ్గుతుందని వివరించారురోడ్డు భద్రత అనేది పోలీసుల బాధ్యత మాత్రమే కాదని ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించినప్పుడే ప్రమాదాలను నివారించవచ్చని ఎస్ఐ రాజశేఖర్ స్పష్టం చేశారు ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా మన ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడగలమని పేర్కొన్నారుఈ అవగాహనా కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఆటో డ్రైవర్ సంఘ ప్రతినిధులు వాహనదారులు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# అవినీతి లేని మున్సిపాలిటీ బీజేపీతోనే సాధ్యం



**వనపర్తి ప్రతినిధి, జనవరి 19 (ప్రజా జ్యోతి):**
వనపర్తి మున్సిపాలిటీలో అవినీతి రహిత పాలన, అమ్ముడుపోని కౌన్సిలర్లు కావాలంటే బీజేపీతోనే సాధ్యమని బీజేపీ జిల్లా అధ్యక్షుడు డి. నారాయణ అన్నారు. వనపర్తి మున్సిపాలిటీ 16వ వార్డు నుంచి ఏర్పుల సత్య, ఏర్పుల తిరుపతయ్య యాదవ్ దంపతుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజలు బీజేపీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో ఏర్పుల శ్రీమతి సత్య, ఏర్పుల తిరుపతయ్య యాదవ్?తో పాటు బాలరాజు, వెంకట్రాముడు, చంద్రశేఖర్, సున్నుమియా, కురుమూర్తి, భాష, చంద్రకళ, జయమ్మ, నాగమ్మ, పార్వతమ్మ, శాంతమ్మ, మానస, దేవకి, భాగ్యమ్మ, శాంత, పుష్పవతి, వెంకటేష్, తరుణ్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు నేరుగా అందాలంటే బీజేపీ అధికారంలోకి రావాలని అన్నారు. మున్సిపల్ ఎన్నికల కన్వీనర్ ఆర్. లోకనాథ్ రెడ్డి మాట్లాడుతూ గత పదేళ్లుగా టీఆర్?ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు కేంద్ర నిధులను దుర్వినియోగం చేశాయని ఆరోపించారు. వనపర్తిలో నిజమైన అభివృద్ధి కావాలంటే బీజేపీకి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు డి. నారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్. లోకనాథ్ రెడ్డి, సీనియర్ నాయకులు చిత్తారి ప్రభాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు, కార్యాలయ కార్యదర్శి ఆగపోగు కుమార్, పట్టణ అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్, చక్రి తదితరులు పాల్గొన్నారు.

# మక్తల్ మున్సిపాలిటీ ఎన్నికల్లో గట్టి పోటీ ఇచ్చేందుకు జనసేన పార్టీ సిద్ధం

## -మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా జనసైనికులు పని చేయాలి: మణికంఠ గౌడ్



**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జనవరి 19 (ప్రజా జ్యోతి):**
మక్తల్ మున్సిపాలిటీలో ప్రతి వార్డులో గట్టి పోటీ చేసేందుకు జనసేన పార్టీ సిద్ధమైందని జనసేన పార్టీ రాష్ట్ర ఆడ్ హాక్ కమిటీ సభ్యులు,మక్తల్ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ మణికంఠ గౌడ్ అన్నారు. సోమవారం నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గ కేంద్రంలోని జనసేన పార్టీ కార్యాలయంలో రాబోయే మున్సిపల్ ఎన్నికల సందర్భంగా జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలనుసారంగా ఉమ్మడి మహబూబ్ నగర్ మున్సిపల్ ఎలక్షన్ కో ఆర్డినేటర్ ముమ్మడి ప్రేమ్ కుమార్ ఆదేశాల మేరకు మక్తల్ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ మణికంఠ గౌడ్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ ముఖ్య నాయకుల కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో మున్సిపాలిటీ ఎన్నికలు నిర్వహించేందుకు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్లను విడుదల చేసింది రిజర్వేషన్ల ఆధారంగా మక్తల్ మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో పూర్తిస్థాయిలో పోటీ చేసేందుకు జనసేన పార్టీ అభ్యర్థులు సిద్ధంగా ఉన్నందున అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి వార్డుకు ఇద్దరినీ ఇన్చార్జిల్లో నియమించడం జరిగిందని మక్తల్ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ మణికంఠ గౌడ్ పేర్కొన్నారు. రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ సమిష్టిగా పనిచేసి జనసేన పార్టీ జెండా ఎగరవేసే దిశగా కృషి చేయాలని నాయకులకు కార్యకర్తలకు డాక్టర్ మణికంఠ గౌడ్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆడ్ హాక్ సభ్యులు డాక్టర్ మణికంఠ గౌడ్ మాట్లాడుతూ త్వరలో జరగనున్న స్థానిక మున్సిపల్ మరియు కార్పొరేషన్ ఎన్నికలలో మా పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సంపూర్ణంగా ఆయా మున్సిపల్ మరియు కార్పొరేషన్ లో ఎన్నికల్లో ప్రతి వార్డు నుండి పోటీ చేసేందుకు జన సైనికులు సిద్ధం కావాలని ఆదేశాలు ఇవ్వడంతో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రతి మున్సిపాలిటీలో పోటీ చేసేందుకు ఇప్పటికే పూర్తి స్థాయిలో జనసేన పోటీకి సిద్ధమైందని, అందులో భాగంగా మన మక్తల్ మరియు నారాయణపేట జిల్లా అన్ని మున్సిపల్ కేంద్రాలలో జనసేన పోటీ లో ఉంటుందని తెలిపారు. ప్రస్తుతానికి మక్తల్ మున్సిపాలిటీలో 2,5,7 వార్డుకు అభ్యర్థులను ఖరారు చేసినట్లు తెలిపారు. పవన్ కళ్యాణ్ ఆశయాలు పార్టీ సిద్ధాంతాలు ఆయన చేస్తున్న సమాజ సేవ జీరో బడ్జెట్ రాజకీయాలు యువత రాజకీయాలలోకి రావాలని ఆయన కన్నా కలలు ఈ రోజు తెలంగాణలో కూడా సంపూర్ణంగా సాకారమవుతున్నాయి. జనసేన పార్టీలోకి కూడా రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున యువతీ యువత మహిళలు ఉన్నత చదువులు చదివిన విద్యావంతులు వయో భేదం లేకుండా ఈ రోజు మా అధినేత చేస్తున్న సేవకు ఆకర్షితులయ్యి జనసేన పార్టీలో చేరుతున్నారు. మాకు ఎలాంటి మేనిఫెస్టో లేదు మాకు ఉన్నదంతా ఒకటే ఒకటి పవన్ కళ్యాణ్ ఆలోచన ఆయన అనుసరిస్తున్న ఆచరణ దేశం కోసం సనాతన ధర్మం కోసం ఆయన చేస్తున్న ప్రయత్నం ఎక్కడ అభివృద్ధి లేదో అక్కడ ఆయన కొన్ని గంటల్లోనే ఆయన చేస్తున్న అభివృద్ధి ఎక్కడ సమస్య ఉంటే అక్కడికక్కడే సమస్యను పరిష్కరించే గొప్ప నాయకుడు సంపాదించిన డబ్బును కూడా రాష్ట్రం కోసం పేదల కోసం దేశం కోసం ఆయన సహాయం చేస్తున్న గొప్ప వ్యక్తినే మా మేనిఫెస్టో కావున యువత రండి రానున్న రెండు దశాబ్దాలు మనదే ఇక్కడ మక్తల్ లో ప్రతి వార్డ్ లో జనసేన పార్టీ నుండి యువనాయకులు బరిలో ఉంటారు కావున ప్రజలు ఆలోచించి ఆశీర్వదించండి ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ముఖ్య నాయకులు హనుమంతు,రామన్ గౌడ్,గౌడి బాలురెడ్డి,శివప్రసాద్,ఉమేష్,నరేష్ గౌడ్,ప్రవీణ్ శ్రీను,వెంకటేష్,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బాలికల వివాహం వారి జీవితం నాశనం చేస్తుంది




**గద్వాల ప్రజా జ్యోతి జనవరి 19 :**
జోగులాంబ గద్వాల జిల్లా న్యాయ సేవల సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహ ముక్త్ భారత్ 100 రోజుల ప్రచార కార్యక్రమం డా. బి.ఆర్.అంబేద్కర్ జూనియర్ కళాశాల గద్వాలలో నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బి.శ్రీనివాసులు ముఖ్య వక్తగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ..బాల బాలికల వివాహం ఒక సామాజిక దురాచారమని ఇది బాలికల విద్య, ఆరోగ్యం మరియు భవిష్యత్తును తీవ్రంగా ప్రభావితం చేస్తుందని తెలిపారు.బాల్యవివాహాలు వల్ల బాలికల స్వేచ్ఛకు మరియు హక్కులకు భంగం కలిగించడం అవుతుంది.ఇది చట్ట ప్రకారం నేరం బాలికలకు 18 సంవత్సరాలు, బాలురకు 21 సంవత్సరాలు నిండక ముందే వివాహం చేయడం బాల వివాహ నిరోధక చట్టం--2006 ప్రకారం నేరమని, ఇందుకు కఠిన శిక్షలు ఉన్నాయని వివరించారు. బాల వివాహాల నివారణకు విద్యార్థులు, తల్లిదండ్రులు సమాజంలో సమిష్టిగా ముందుకు రావాలని కోరారు.బాల వివాహాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే జిల్లా న్యాయ సేవల సంస్థను లేదా చైల్డ్ హెల్ప్?లైన్ 1098 ను సంప్రదించాలని సూచించారు.100 రోజుల ప్రచార కార్యక్రమం ద్వారా బాల వివాహ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతి, అధ్యాపకులు, విద్యార్థులు మరియు పారా లీగల్ వాలంటీర్ పరుశురాముడు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# శ్రీ మారెమ్మ గుడి పునరుద్ధరణకు కార్యాచరణ

**వనపర్తి ప్రతినిధి, జనవరి 19 (ప్రజా జ్యోతి):**
జిల్లా కేంద్రంలోని మారెమ్మ కుంట వద్ద గల అతి పురాతనమైన, మహిమాన్వితమైన శ్రీ మారెమ్మ ఆలయం పునరుద్ధరణకు సమగ్ర కార్యాచరణ రూపొందిస్తామని సామాజిక కార్యకర్త సంతోష్ యాదవ్ తెలిపారు. గత రాజుల కాలం నుంచే విశేష పూజలందుకుంటున్న ఈ ఆలయం ప్రస్తుతం ఆదరణ కరువై శిథిలావస్థకు చేరుకుందని, దీనిని పునరుద్ధరించుకోవాల్సిన బాధ్యత సమాజమంతటిపై ఉందని ఆయన పేర్కొన్నారు. ఆలయ పునరుద్ధరణ కార్యాచరణలో భాగంగా శుక్రవారం కాలనీ పెద్దలు, స్థానిక ప్రజల ఆధ్వర్యంలో కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. కాలనీ వాసులు, రాజకీయ నాయకులు, ప్రముఖుల సహకారంతో ఆలయానికి పూర్వ వైభవం తీసుకొస్తామని తెలిపారు. త్వరలోనే అందరి ఏకాభిప్రాయంతో ఒక కమిటీని ఏర్పాటు చేసి, భవిష్యత్ కార్యాచరణను రూపొందిస్తామని సంతోష్ యాదవ్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గంధం బుచ్చన్న, ఎరుకల బాలస్వామి, గంధం చెన్నయ్య, చిర్ల గోపి, గొర్ల మద్దిలేటి, నాగరాజు, మన్నెమ్మ, సౌమ్య, సుజాతలతో పాటు కాలనీ వాసులు పాల్గొన్నారు.



# డాక్టర్ లావణ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**-అదనపు కలెక్టర్ కి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వినతిపత్రం**





**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జనవరి 19:**
సోమవారం రోజున గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ కి ఎమ్మార్పీఎస్ నాయకులు పూడూరు గ్రామస్తులు డాక్టర్ లావణ్య మృతి పట్ల ప్రభుత్వం నుండి సహాయం అందించాలని వినపత్రం అందజేత.అనంతరం వారు మాట్లాడుతూ..అలంపూర్ నియోజకవర్గం మానవపాడు మండలం జల్లాపురం గ్రామానికి చెందిన డాక్టర్ లావణ్య గత పది రోజుల క్రితం ప్రేమించిన యువకుడు మోసం చేశాడని ఆత్మహత్య చేసుకొని మరణించిన సంగతి తెలిసిందే.ఈ సంఘటనకు సంబంధించి డాక్టర్ లావణ్య తల్లిదండ్రులు ఆమె మృతికి కారణమైన సీనియర్ డాక్టర్ ప్రణయ్ తేజను కఠినంగా శిక్షించాలి ఎందుకంటే ఇలాంటి సంఘటనలు మరి ఎక్కడ జరగకూడదు అంటే కఠినమైన చర్యలు తీసుకోవాలని అంత మాత్రమే కాకుండా ప్రభుత్వం నుండి బాధిత కుటుంబానికి నష్టపరిహారం సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మృతురాలి తండ్రి మనోహర్,శిరీష,నవీన్ బాబు ఎమ్మార్పీఎస్ నాయకులు అశోక్, మాదిగ,ప్రజా సంఘ నాయకులు ఆశన్న,ఏ సుధాకర్,అయ్యన్న, లక్ష్మన్న,బీసన్న,హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# నిత్య అన్నదానానికి విరాళం అందజేత

**- చైర్మన్ మాధవరెడ్డికి 25వేల 116 ల చెక్కు అందజేత**
**- భక్తులు ఆలయ అభివృద్ధికి తోడ్పాటు అందించాలి**
**-ఆలయ చైర్మన్ బీరం మాధవరెడ్డి**



**నాగర్ కర్నూల్ జనవరి 19 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం రంగాపూర్ గ్రామ సమీపంలో శ్రీశైలం ఉత్తర ద్వారకంగా బాసిల్లుతున్న ఉమామహేశ్వర క్షేత్రానికి సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా తిమ్మాజీపేట మండలానికి చెందిన క్రీస్తు శేషులు ఎద్దుల రాఘవేందర్ తల్లి జ్ఞాపకార్థం నిత్య అన్నదానానికై విరాళం అందజేసినట్టు ఆలయ చైర్మన్ బీరం మాధవ రెడ్డి పేర్కొన్నారు. విరాళం అందజేసిన వారికి ఆలయంలో గణపతి పూజ ఉమాదేవి పూజ అభిషేకం కుంకుమార్చన పూజా కార్యక్రమాలు నిర్వహించి అర్చకుల వేద ఆశీర్వాదం ఇవ్వడం జరిగిందని ఆలయ ఈవో శ్రీనివాసరావు వ్యాఖ్యానించారు. ఉమామహేశ్వరం ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మాధవరెడ్డి, ఈవో శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉమామహేశ్వర బ్రహ్మోత్సవాల సందర్భంగా వచ్చే భక్తులకు అన్ని మౌలిక వసతుల సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని వారు వివరించారు. అదేవిధంగా భక్తులు ఆలయ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఆలయ చైర్మన్ బీరం మాధవరెడ్డి విజ్ఞప్తి చేశారు. కాగా నల్లమల్ల లోతట్టు ప్రాంతంలో జరిగే నిరంజన్ షావలి దర్గా, ఉమామహేశ్వర ఆలయం రెండు బ్రహ్మోత్సవాలకు భక్తులు మతసామరస్యానికి ప్రతీక గా నిలుస్తూ. రెండు ప్రాంతాల్లో సందర్శిస్తూ భక్తులు ప్రజలు ఆదర్శంగా నిలుస్తున్నారు.

# ఫిర్యాదులు పెండింగ్ లేకుండా సత్వర పరిష్కారం చేయాలి

**- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**
**- ప్రజావాణికి 51 ఫిర్యాదులు**

**మహబూబ్?నగర్, జనవరి 19 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అందిన ఫిర్యాదులను ఆలస్యం చేయకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మీటింగ్ హాల్?లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 51 ఫిర్యాదులు అందాయి.

జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్?తో పాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్?లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. అందిన అర్జీలను పెండింగ్?లో పెట్టకుండా ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమన్వయ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, సీఎం కప్ క్రీడా పోటీలను షెడ్యూల్ ప్రకారం విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామ, మండల/మున్సిపాలిటీ, నియోజకవర్గ, జిల్లా స్థాయిల్లో పోటీలు నిర్వహించేందుకు ఎంపీడీఓలు, ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులు, ఎంఈఓలు, హెడ్?మాస్టర్లు సమిష్టిగా తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

షెడ్యూల్ ప్రకారం ఈ నెల 17 నుంచి 22 వరకు గ్రామ స్థాయిలో, 28 నుంచి 31 వరకు మండల/మున్సిపల్ స్థాయిలో, ఫిబ్రవరి 3 నుంచి 5 వరకు నియోజకవర్గ స్థాయిలో, ఫిబ్రవరి 9 నుంచి 12 వరకు జిల్లా స్థాయిలో సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహించాలని తెలిపారు. అదేవిధంగా గురుకుల పాఠశాలలు, వసతి గృహాలకు సంబంధించి జిల్లా అధికారులు తమకు కేటాయించిన వాటిని తనిఖీలు పూర్తి చేసి విద్యా ఐ యాప్?లో నమోదు చేయాలని సూచించారు.ఈ సమావేశంలో డీఆర్?డీఓ నర్సింహులు, ఆర్డీఓ నవీన్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామిరెడ్డి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# మహిళలకు వడ్డీ లేని రుణాల చెక్కులను అందజేస్తాం

**-జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**



**నాగర్ కర్నూల్:జనవరి 19ప్రజా జ్యోతి**
మహిళలకు ఇందిరమ్మ చీరలను,వద్దిలేని రుణాలచెక్కులను అందిస్తామని జిల్లా కలెక్టర్ అన్నారు.సోమవారం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క,రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణారావు లు అన్ని జిల్లాల కలెక్టర్లు తో వీడియో కాన్ఫరెన్స్ లో మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ, వడ్డీ లేని రుణాలు పై చర్చించారు.జిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశ భవనం నుండి డీఆర్డీవో పిడి చిన్న ఓబులేష్, అదనపు కలెక్టర్,దేవ సహాయం,సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్పాల్గొన్నారు.ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ
జిల్లా కేంద్రంలో నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని 254 మహిళా సంఘాలకు 70 లక్షల 80 వేల 324 రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కును రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రజా ప్రతినిధులతో మహిళా సంఘాలకు అందజేయడం జరిగిందని, జిల్లాలోని మున్సిపాలిటీల్లో మహిళా సంఘాల సభ్యుల ద్వారా పట్టణాలలోని వార్డుల వారీగా అర్హులైన మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం ప్రణాళిక ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# ఎస్సీ స్టడీ సర్కిల్ ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

**-జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

**నాగర్ కర్నూల్: జనవరి 19ప్రజా జ్యోతి**
పోటీ పరీక్షలకు ఉచిత రెసిడెన్షియల్ శిక్షణ కొరకు దరఖాస్తులు చేసుకోవాలని ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవాలని,ఉమ్మడి జిల్లా ఎస్సీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో డిగ్రీ అర్హత గల ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనారిటీ అభ్యర్థులకు పోటీ పరీక్షల కోసం5 నెలల ఉచిత రెసిడెన్షియల్ శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు.సోమవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ భవనంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖధికారి ఆధ్వర్యంలో రూపొందించిన అవగాహన గోడ పత్రిక,కరపత్రికలను అదనపు కలెక్టర్ దేవ సహాయం,జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి ఉమాపతి,డీఆర్డీవో పిడి చిన్న ఓబులేష్ లతో కలిసి ఆవిష్కరించారు.ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లాలో ఆసక్తి ఉన్న ఎస్సీ,ఎస్టీ, బీసీ, మెజారిటీ కులాల అభ్యర్థులు ఈనెల 30 లోగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని, ఫిబ్రవరి 8న, నిర్వహించే ప్రవేశ పరీక్ష ద్వారా 100 మందిని ఎంపిక చేసి,ఉచిత భోజన,వసతి సౌకర్యాలు కల్పించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు.ఉచితశిక్షణ తరగతులను జిల్లా లోని యువతి, యువకులు సద్వినియోగం చేసుకొని రాష్ట్ర స్థాయి సర్వీసెస్ గ్రూప్ -1,2,3&4 మరియు బ్యాంకింగ్ రంగంలో ఉద్యోగ అవకాశాలు అనందిపుచ్చుకోవాలని అన్నారు.



# జనవరి 26 వేడుకలు లోటుపాట్లు లేకుండా నిర్వహించాలి






## జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్‌నగర్, జనవరి 19 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

జనవరి 26న నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా, ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గణతంత్ర దినోత్సవం సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై శాఖల వారీగా స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. వేడుకలు సజావుగా జరిగేలా ప్రతి శాఖ తన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్?లో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించనున్న నేపథ్యంలో వేదిక, సీటింగ్ ఏర్పాట్లు సముచితంగా చేయాలని ఆర్డీఓను ఆదేశించారు. వేదిక వద్ద త్రాగునీరు, పారిశుధ్య నిర్వహణ బాధ్యతలను మున్సిపల్ కమిషనర్?కు అప్పగించారు. సౌండ్ సిస్టమ్ ఏర్పాట్లు చేయాలని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్?ను ఆదేశించారు. వివిధ శాఖల అభివృద్ధి, ప్రగతి నివేదికలను ముఖ్య అతిథి సందేశం కోసం జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారికి అందజేయాలని సూచించారు. ప్రోటోకాల్?ను ఖచ్చితంగా పాటిస్తూ అతిథులకు ఆహ్వానాలు పంపాలని డీఆర్?ఓ, కలెక్టరేట్ ఏఓలకు ఆదేశాలు జారీ చేశారు. పోలీస్ గౌరవ వందనం, భద్రతా ఏర్పాట్లను పోలీస్ శాఖ నిర్వహించాలని తెలిపారు. జాతీయ భావన పెంపొందించేలా విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ వైద్యం అందించేందుకు వైద్య బృందం, 108 అంబులెన్స్?ను వేడుకల స్థలంలో అందుబాటులో ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. అగ్ని ప్రమాదాల నివారణకు అగ్నిమాపక వాహనాన్ని సిద్ధంగా ఉంచాలని అగ్నిమాపక శాఖ అధికారులకు సూచించారు.

ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందించేందుకు ఈ నెల 21లోగా ఉత్తమ ఉద్యోగుల జాబితాను అన్ని శాఖల అధికారులు సమర్పించాలని తెలిపారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని అన్ని ప్రభుత్వ కార్యాలయాలను అలంకరణ, లైటింగ్?తో సుందరంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ గణతంత్ర దినోత్సవ వేడుకలు విజయవంతంగా జరిగేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, ఆర్డీఓ నవీన్, డీఆర్?డీఓ నర్సింహులు, సీపీఓ రవీందర్?తో పాటు ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్లు 100 శాతం ఈ - కేవైసీ పూర్తి చేయాలి

## అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

**మహబూబ్‌నగర్, జనవరి 19 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లై కమిషనర్ ఆదేశాల మేరకు సోమవారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మధుసూదన్ నాయక్ అధ్యక్షతన సివిల్ సప్లైస్ ఎన్ఫోర్స్?మెంట్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యంగా ఈ-కేవైసీ అంశంపై విస్తృతంగా చర్చించారు. జిల్లాలో ఇప్పటివరకు 67 శాతం ఈ-కేవైసీ ప్రక్రియ పూర్తయిందని, మిగిలిన 33 శాతం కూడా అత్యవసరంగా పూర్తి చేసి 100 శాతం లక్ష్యాన్ని సాధించాలని రేషన్ షాప్ డీలర్లను అదనపు కలెక్టర్ ఆదేశించారు.అలాగే రేషన్ షాప్ డీలర్లు తప్పనిసరిగా ఎఫ్?పి షాప్ సమయ పాలన పాటించాలని, ప్రతి రేషన్ దుకాణంలో స్టాక్ బోర్డు స్పష్టంగా ప్రదర్శించాల్సిన బాధ్యత ఉందని సూచించారు. ఎఫ్?పి షాప్ ఏ వ్యక్తి పేరుపై అథరైజేషన్ ఉన్నదో, అదే వ్యక్తి డీలర్?గా దుకాణాన్ని నడపాలని స్పష్టం చేశారు. ఈ అంశాలపై నిరంతర పర్యవేక్షణ కోసం ప్రతి రోజు సాయంత్రం 5 గంటలకు ఎన్ఫోర్స్?మెంట్ డీటీలు, రేషన్ షాప్ డీలర్లతో సమీక్ష సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. ఈ-కేవైసీ ప్రక్రియను నిర్లక్ష్యం చేయకుండా



పూర్తిస్థాయిలో అమలు చేయాలని డీలర్లకు కఠిన ఆదేశాలు జారీ చేశారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రేషన్ సరఫరా వ్యవస్థను పారదర్శకంగా నిర్వహించాల్సిన బాధ్యత డీలర్లదేనని అధికారులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# మండికారి బాలాజికి జాతీయ ప్రతిభా పురస్కారం



**అచ్చంపేట జనవరి 19 (ప్రజా జ్యోతి )**

ఐ.ఎస్.ఓ గుర్తింపు పొందిన అతిపెద్ద అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక వేదిక శ్రీ శ్రీ కళావేదిక వారు నల్లమలకు చెందిన ప్రముఖ కవి , చిత్రకారుడు మండికారి బాలాజీకి జాతీయ పురస్కారం ప్రకటించారు. ఈనెల 21న విజయవాడలో జరిగే కార్యక్రమంలో శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ ఛైర్మెన్ కత్తిమండ ప్రతాప్ చేతులమీదుగా అందజేయనున్నట్లు శ్రీ శ్రీ కళావేదిక జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరీ భూషణం తెలిపారు. ఈ కార్యక్రమం శ్రీ శ్రీ కళావేదిక , తెలుగు అసోసియేషన్ ఆఫ్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్స్ మరియు గోదావరి సోషల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వారు సంయుక్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలుగు భాష , తెలుగు సంస్కృతి , తెలుగు వైభవం పట్ల చేస్తున్న కృషికి ఈ పురస్కారం అందజేస్తున్నట్లు శ్రీమతి ఈశ్వరీ భూషణం తెలిపారు. ఈ పురస్కారం అందజేస్తున్నందుకు శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ అధ్యక్షుడు కత్తిమండ ప్రతాప్ గారికి జాతీయ అధ్యక్షులు శ్రీమతి ఈశ్వరీ భూషణంలకు మండికారి బాలాజీ ధన్యవాదాలు తెలిపారు.

# కలెక్టర్ ప్రజావాణికి 40 ఫిర్యాదులు

**-ప్రజావాణి ఫిర్యాదులను వేగంగా పరిష్కరించాలి**

**-అదనపు కలెక్టర్ పి. అమరేందర్**



**నాగర్ కర్నూల్ : జనవరి 19ప్రజా జ్యోతి**

ప్రజావాణి వినతులను వెంటనే సైరిష్కరించాలని అదనపు కలెక్టర్ పి, అమరేందర్ అధికారులనుఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని సమావేశ భవనంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ అమరేందర్ ప్రజల నుంచి 40 దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి,సత్వర పరిష్కారం చూపేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.నేటి ప్రజావాణిలో వచ్చిన అర్జీలను,పెండింగ్లో ఉన్న అర్జీలను ఏప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# కారు ప్రమాదంలో చిక్కుకున్న వృద్ధుడిని స్వయంగా రక్షించిన మంత్రి వాకిటి శ్రీహరి



**మహబూబ్‌నగర్, జనవరి 19 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. బెంగుళూరు జాతీయ రహదారిపై భూత్పూర్ సమీపంలో హైదరాబాద్ నుంచి కర్నూల్ వెళ్తున్న కారు ప్రమాదానికి గురైన ఘటనలో, వనపర్తి పర్యటనకు వెళ్తున్న మంత్రి కాన్వాయ్ అతి సమీపంలోనే ఉండటంతో వెంటనే స్పందించారు. ప్రమాదాన్ని గమనించిన మంత్రి తన భద్రతా సిబ్బందితో కలిసి కారు వద్దకు చేరుకుని, వాహనంలో ఉన్న వృద్ధుడిని స్వయంగా బయటకు తీసి సురక్షితంగా నిలిపారు. అదృష్టవశాత్తు ఈ ప్రమాదంలో ఎవరికీ గాయాలు కాలేదు. కారు లో ప్రయాణిస్తున్న వారికి మంత్రి ధైర్యం చెప్పి, ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు. వెంటనే అక్కడకు చేరుకున్న పోలీసు అధికారులకు, బాధితులను మరో వాహనంలో కర్నూల్‌కు పంపేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు.అనూహ్య పరిస్థితుల్లో ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచిన మంత్రి వాకిటి శ్రీహరి చర్యలను అక్కడున్న ప్రజలు, ప్రయాణికులు ప్రశంసించారు. అధికారిక కార్యక్రమాల మధ్య బిజీగా ఉన్న మంత్రి మానవత్వానికి ప్రాధాన్యం ఇచ్చిన ఈ సంఘటన ప్రజల మనసుల్లో నిలిచిపోయింది.

# పాఠశాలలో సమస్యలకు కృషి చేస్తా : సర్పంచ్ సరిత

**కొల్లాపూర్ జనవరి 19 ప్రజా జ్యోతి**

పెంట్లవెల్లి మండల పరిధిలో ఉన్న గోపులాపురం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలను సర్పంచ్ సరిత బిచ్చారెడ్డి సోమవారము రోజు సందర్శించారు.పాఠశాలలలోని ఉన్న సమస్యలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు,ఈసందర్భంగా ఉపాధ్యాయుల బృందం మొదటిసారి పాఠశాలకు వచ్చిన సర్పంచును శాలువ పూలమాలతో పాఠశాల ఉపాధ్యాయ బృందం సత్కరించారు. గ్రామంలో విద్యా వైద్య రంగంలో మెరుగుపరచడానికి ప్రజల సహకారంతో గ్రామ అభివృద్ధిని తీర్చిదిద్దుతానని మాట్లాడారు. వారితోపాటు ఉపాధ్యాయ బృందం గ్రామ ప్రజలు ఉన్నారు.



# రైతు భరోసా ఎప్పుడు వేస్తారు

**యాసంగి వరి నాట్లు మొదలైె..నెల రోజులులైన**
**ఊసే లేని రైతు భరోసా**
**సంక్రాంతి పోయే.. శివరాత్రి వచ్చే**
**ఇప్పటికే రెండు సీజన్లు రైతు భరోసా ఎగ్గొట్టిండ్రు**
**పెట్టుబడికి డబ్బులు లేక అధిక వడ్డీలకు అప్పులు**
**అప్పులు తీర్చని యెడల రైతులకు ఆత్మహత్యలు**
**పల్లెల్లో దిమ్మెల జోలికొస్తే నీ దిమ్మలకు పతనం**
**ముందు ఆరు గ్యారంటీలు అమలు చేయాలి**
**మరోవైపు యూరియా కొరత రైతులకు హరిగోశలు**
**ఆర్ ఎస్ పి ఫౌండేషన్ తెలంగాణ డైరెక్టర్**

**నాగర్ కర్నూల్ జిల్లా బిఆర్ఎస్**
**పార్టీ యువ నాయకులు కారంగి బ్రహ్మయ్య**



**కొల్లాపూర్ జనవరి 19 ప్రజా జ్యోతి**

పెంట్లవెల్లి మండల కేంద్రం సోమవారం రోజు బీఆర్ఎస్ పార్టీ జిల్లా యువ నాయకులు కారంగి బ్రహ్మయ్య తన నివాసంలో ఫ్రంట్ మీడియా ప్రజా జ్యోతి పత్రిక ఇంటర్వ్యూలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభలో చేసిన అనుచిత వాక్యాలను తీవ్రంగా ఖండిస్తున్న నాగర్ కర్నూలు జిల్లా బిఆరచవతీతీచస్ పార్టీ యువ నాయకులు ఆర్.ఎస్.పి ఫౌండేషన్ తెలంగాణ డైరెక్టర్ కారంగి బ్రహ్మయ్య, బిఆరచవతీతీచస్ పార్టీ జెండాలను పల్లెల్లో ఉన్న బీఆర్ఎస్ పార్టీ దిమ్మెలను కూల్చాలని ముఖ్యమంత్రి బహిరంగంగా పిలుపునివ్వడం అంటే అది రాష్ట్రంలో శాంతిభద్రతలను ప్రత్యక్షంగా దెబ్బతీయటమే ఇది నేరాన్ని ప్రోత్సహించడం కాదా శాంతి భద్రతలను కాపాడవలసిన పోలీస్ బాధ్యత ఏటు పోయింది సాక్షాత్తు ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న వ్యక్తి శాంతి భద్రతలను కాపాడే హోం శాఖను నిర్వహిస్తున్న వ్యక్తి ఇంత బహిరంగ నేర చర్యలను విద్వేషాలను రెచ్చగొడుతుంటే రాష్ట్ర హోంశాఖ పోలీస్ యంత్రాంగం మౌనంగా ఎందుకు ఉంది చట్టం అందరికీ ఒక్కటే రాజ్యాంగశీ అందరికీ సమానం ఇలా ముఖ్యమంత్రి స్థానంలో ఉండి మాట్లాడడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని రాష్ట్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. సోమవారం రోజు తన నివాసంలో ప్రింట్ మీడియా ప్రజా జ్యోతి పత్రిక ఇంటర్వ్యూలో కౌంటర్ గా బదులు సమాధానం చెప్పిన బీఆర్ఎస్ పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా యువ నాయకులు కారంగి బ్రహ్మయ్య.అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్నది కానీ ఇంతవరకు ప్రజలకి ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేయలేకపోగా ప్రతిపక్ష పార్టీ పైన మాట్లాడడం సరికాదని రాష్ట్ర ప్రభుత్వం పైన మాట్లాడారు ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసి ప్రజలకు మేము ఇచ్చిన గ్యారెంటీలను నెరవేర్చాము అని నిరూపించుకోండి, పెంట్లవెల్లి మండల కేంద్రం సొసైటీలో ఉన్న 499 మంది రైతులకు రైతు రుణమాఫీ జరగలేదు గ్రామాలలో రైతుల హరిగోశలు ఇలారైతులకు ద్రోహం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం.అడుగడుగున రైతులకు కష్టాలు కన్నీళ్లే పంట పెట్టుబడి సాయం నుండి సాగునీళ్లు కరెంటు ఎరువులు సరఫరా ఆఖరికి పంట కొనుగోలు వరకు కాంగ్రెస్ సర్కారు వైఫల్యం చెందిందని ప్రభుత్వాన్ని విమర్శించారు, నిరంతరం బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల పైన ఓట్లు ముందర ఇచ్చిన వారంటీ కార్డుల పైన నిరంతరం ప్రభుత్వానికి తెలియపరుస్తూ ప్రజల సమస్యల పైన నిరంతరం పోరాటం చేస్తూ భారత రాష్ట్ర సమితి పార్టీ రైతులు తరపున రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. అనంతరం గతంలో బీఆర్ఎస్ పార్టీ కెసిఆర్ పాలనలో సమయానికి రైతులకు ఎరువులు రైతుబంధు 24 గంటల కరెంటు ధాన్యం కొనుగోలు ప్రతి ఒక్కటి పండుగల సాగిన వ్యవసాయం. అనంతరం దద్దమ్మ కాంగ్రెస్ పాలనలో మళ్లీ రైతులను హరిగోశ పెడుతుంది ఎందుకంటే ఓటు వేసిన పాపానికి రైతుల బతుకులను ఆగం దండగ అయింది అన్నారు. ఇప్పటికైనా ప్రతిపక్ష పార్టీ పైన విమర్శలు ఆపివేసి ఇచ్చిన 6 గ్యారంటీ ల గురించి ఆలోచన చేసి ప్రజలకు రైతులకు తక్షణమే రైతు భరోసా విడుదల చేయాలని ప్రభుత్వానికి రైతులు తరుపున బీఆర్ఎస్ పార్టీ డిమాండ్.

# రాఘవేంద్ర స్కూల్ విద్యార్థి మృతి

**-విద్యార్థి మృతి పట్ల రాఘవేంద్ర హై స్కూల్ యజమాన్యంపై చర్యలు తీసుకోవాలి ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్**



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జనవరి 19:**

ప్రజా సంఘ నాయకులు మాట్లాడుతూ.. అలంపూర్ నియోజకవర్గం వడ్డేపల్లి మండలం శాంతినగర్ లో విద్యార్థి మృతి సోమవారం ఉదయం శాంతినగర్ లో రాఘవేంద్ర ప్రైవేట్ స్కూల్లో పదవ తరగతి చదువుతున్న ఉప్పరి గిరి అనే అబ్బాయి ఇంట్లో తల్లిదండ్రులకు నేను స్కూల్ కి వెళ్తున్నా అని చెప్పి స్కూల్ కి వెళ్లకుండా శాంతినగర్ లో ఉండే ఇంట్లోనే ఆత్మహత్య చేసుకున్నాడు గిరి అనే విద్యార్థికి స్కూల్లోనే ఏమైనా టీచర్లు పెట్టే మానసిక ఒత్తిడికి లోనై ఆ విద్యార్థి భయపడి ఉరి వేసుకొని చనిపోయాడని ఎమ్మార్పీఎస్.ఏంఎస్ ఎఫ్



భావిస్తుంది.ఎందుకంటే విద్యార్థులపై ప్రైవేట్ స్కూల్లో టీచర్లు చదువు విషయంలో కానీ ఫీజుల విషయాలలో గాని ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం చాలా మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నారు అందులో భాగమే శ్రీ రాఘవేంద్ర హై స్కూల్లో కూడా విద్యార్థి మానసిక ఒత్తిడికి గురైనందున ఆత్మహత్య చేసుకున్నాడు అని ఎమ్మార్పీఎస్.ఎమ్మెస్ ఎఫ్ ఎఫ్ భావిస్తుంది దీనిపై సమగ్ర విచారణ జరిపి రాఘవేంద్ర హై స్కూల్ యాజమాన్యం పై చర్య తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ ఎంఎసచవతీతీచఫ్ డిమాండ్ చేస్తున్నం ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కొంకల భీమన్న మాదిగ ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి,దండోరా సీనియర్ నాయకుడు రేపల్లె లాజర్,శాంతిరాజు, ఏసేపు మాదిగ ఎమ్మార్పీఎస్ వడ్డేపల్లి మండల అధ్యక్షులు కాశపోగు రాజశేఖర్, మాదిగ ఏంఎస్ ఎఫ్ వడ్డేపల్లి మండల అధ్యక్షుడు ప్రగటూరు విజయ్,జులకల్ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి




**చిన్నంబావి, జనవరి 19 (ప్రజాజ్యోతి):**

చిన్నంబావి మండల కేంద్రంలోని వాల్మీకి చౌరస్తా వద్ద రోడ్డు భద్రత వారోత్సవాల కార్యక్రమాన్ని సోమవారం మండల ఎస్సై నాగరాజు పోలీస్ శాఖ రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎసచవతీతీచ నాగరాజు మాట్లాడుతూ వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనల ప్రాముఖ్యత మరియు ప్రమాదాల నివారణ మార్గాలను వివరించారు వివరించారు ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు నడిపే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని. మద్యం సేమించి వాహనం నడపడం అతివేగం మరియు డ్రైవింగ్ చేసే సమయంలో సెల్? ఫోన్ మాట్లాడటశీ వశీటివి ప్రాణాశీతకమని హెచ్చరిశీచారు. విహనాలు నడిపే సమయంలో ట్రాఫిక్ సిగ్నల్స్ మరియు రోడ్డు సాంకేతాలను కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాల తీవ్రతను తగ్గించవచ్చని మరియు మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రుల పైన చట్టరీత్యా చర్య తీసుకోబడిదని సూచించారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మరియు మండల రాజకీయ నాయకులు వాహనాదారులు యువత తదితరులు పాల్గొన్నారు

## పాడి పశువుల గర్భకోశ వ్యాధి నివారణ ఉచిత చికిత్స శిబిరం



**వెల్దండ (ప్రజా జ్యోతి )జనవరి 19:**

నాగర్ కర్నూల్ జిల్లా పశుసంవర్ధక శాఖ మరియు పశుగణాభివృద్ధి సంస్థ మహబూబ్ నగర్ సంయుక్తంగా వెల్దండ మండలం బర్కత్ పల్లి గ్రామం లో ఉచిత పాడిపశువుల గర్భకోశ వ్యాధి నివారణకు చికిత్స శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ శ్రీమతి మల్కేడి నవ్య రాజు, ఉప సర్పంచ్ కేశమొళ్ళ నర్సింహా, మరియు వార్డు సభ్యులు సమక్షంలో జ్యోతి ప్రజ్వలన చేసి ఉచిత వైద్యాన్ని ప్రారంభించారు. ఈ పశు వైద్య శిబిరంలో డా.శ్యామ్ సుందర్ డా. డి రాజేష్, పశు వైద్యాధికారులు మరియు పశువైద్య సిబ్బంది నరేష్ రెడ్డి, జెవిఒ నర్సింహా, వి.ఎ గోపాలమిత్రులు – బాలయ్య, సాయిబాబు, విజేంధర్, మైత్రి మరియు కె తిర్పతయ్య, గ్రామ మిల్కు సెంటర్ అధ్యక్షులు గోపాలమిత్ర సూపర్వైజర్ మురళీధర్ రెడ్డి, పాడి రైతులు తదితరులు ఈ కార్యక్రమాలు పాల్గొన్నారు.

## అనారోగ్య బాధితులకు ఆర్థిక సాయం అందజేత

**వెల్దండ (ప్రజా జ్యోతి )జనవరి 19:**

వెల్దండ మండలం పోతేపల్లి గ్రామపంచాయతీకి చెందిన బోయిని నారమ్మ అనారోగ్యంతో ఎన్నమ్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ మనిలా సంజీవ్ కుమార్ యాదవ్ బోయిని నారమ్మ ను పరామర్శించి హాస్పిటల్ ఖర్చులకు 5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. హాస్పిటల్ యజమాన్యంతో మాట్లాడుతూ మెరుగైన వైద్యం అందించవలసిందిగా వైద్యులకు సూచించారు. వారితో కల్వకుర్తి కాంగ్రెస్ నాయకులు జక్కుల చిన్న జంగయ్య యాదవ్, మహమ్మద్ అలీ, బద్రి, నిజాం, మల్లేష్ తదితరులు ఉన్నారు.



# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి






## ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**కల్వకుర్తి జనవరి 19 (ప్రజా జ్యోతి):**
మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. సోమవారం కల్వకుర్తి పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో పట్టణ మహిళా స్వయం సహాయక సంఘాలకు రూ. 1.5 కోట్ల వడ్డీలేని రుణాలను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజాపాలనలో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, వారు అన్ని రంగాల్లో రాణించేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని తెలిపారు.
మహిళల సంక్షేమం, భద్రత, స్వావలంబనను దృష్టిలో ఉంచుకొని ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యమైన మహాలక్ష్మి పథకంతో పాటు ఇతర పథకాలను అమలు చేస్తున్నామని చెప్పారు. ఈ పథకాల ద్వారా మహిళల్లో నూతన ఉత్సాహం, ఆత్మవిశ్వాసం పెరుగుతోందని పేర్కొన్నారు. మహిళలు తమ సామర్థ్యాన్ని వినియోగించుకొని ఆర్థికంగా, సామాజికంగా మరింత ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో మహిళలు కీలకం కానున్నారని కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండి పట్టణంలో అన్ని స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకునేలా సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మిరియాల శ్రీనివాస్ రెడ్డి, షాన్ వాజ్ ఖాన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమకాంత్ రెడ్డి, పుస్తకాల రాహుల్, జమ్ముల శ్రీకాంత్, చంద్రకాంత్ రెడ్డి, ఎజాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన మైనారిటీ నాయకులు

**కల్వకుర్తి, జనవరి 19 (ప్రజా జ్యోతి):**
కల్వకుర్తి పట్టణంలోని 19 వార్డు కు చెందిన బిఆర్ఎస్ పార్టీ కి చెందిన 30 మంది మైనారిటీ నాయకులు సోమవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు అనంతరం వారికి కండువాలేసి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలనికార్యకర్తలు అందరూ కలిసి కల్వకుర్తి మున్సిపాలిటీ లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, సోఫి, జిల్లా అధ్యక్షులు మల్లేపల్లీ జగన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, భాస్కర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ లు ఏజాస్, సతీష్ కుమార్,మార్కెట్ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి,



నాయకులు జమ్ముల శ్రీకాంత్, నిజాం, పార్టీ లో చేరిన వారు అబ్దుల్ అలీం, సయ్యద్ తాయూబ్, అబ్దుల్ ఖయ్యూమ్, మాసుమ్,ఖాజా పాషా, గేసు,అబేద్, శ్రీనివాస్, నసీర్,అలీమ్, రషీద్, అన్వార్,జుబేర్, జాయిన్, శన్న,తదితరులు ఉన్నారు.

## చెట్లు పెరగడం తప్పా?...

### ప్రభుత్వ బాలికల కళాశాలలో 40 ఏళ్ల పచ్చదనానికి గొడ్డలి వేటు...

### అనుమతుల పేరుతో చెట్ల నరికివేత: జడ్చర్లలో పెరుగుతున్న ప్రజా వ్యతిరేకత

**జడ్చర్ల, జనవరి 19, ప్రజా జ్యోతి**
మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల పట్టణంలోని ప్రఖ్యాత బాదేపల్లి ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలలో చోటుచేసుకున్న చెట్ల నరికివేత ఘటన పట్టణమంతటా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కళాశాల ఆవరణలో గత నాలుగు దశాబ్దాలుగా పచ్చగా నిలిచిన 40 సంవత్సరాల వయస్సున్న చెట్లను ఒక్కరోజులోనే నరికివేయడం విద్యార్థినులను షాక్?కు గురి చేయగా, పట్టణ ప్రజల్లో తీవ్ర ఆగ్రహాన్ని రగిలించింది.కళాశాల ప్రిన్సిపల్ రాధికా స్వంత నిర్ణయంతోనే చెట్లు నరికినట్టు సమాచారం. ఈ చర్యతో కళాశాల ప్రాంగణం పూర్తిగా ఎండకు లోనవ్వడంతో విద్యార్థినులకు సరైన నీడ లేక, తరగతులు నిర్వహించడమే కష్టసాధ్యంగా మారిందని విద్యార్థులు వాపోతున్నారు. వేసవి సమీపిస్తున్న వేళ చెట్లు లేకపోవడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ ఘటనపై పట్టణంలోని విద్యావంతులు, కళాశాల విశ్లేషకులు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. “విద్యా సంస్థలు పర్యావరణ పరిరక్షణకు ఆదర్శంగా నిలవాల్సినవే. అలాంటి ప్రాంగణంలో పచ్చదనాన్ని నాశనం చేయడం దురదృష్టకరం. చెట్ల సంరక్షణ బాధ్యతను నిర్వర్తించడంలో పూర్తిగా విఫలమయ్యారు” అని వారు అభిప్రాయపడుతున్నారు.విద్యార్థినిల తల్లిదండ్రులు కూడా స్పందిస్తూ,“40 ఏళ్లుగా పెరిగిన చెట్లను ఒక్కరోజులో నరికివేయడం హృదయం భరించలేని



విషయం. ఇది కేవలం చెట్ల నష్టం కాదు, మా పిల్లల భవిష్యత్తుపై చేసిన దాడి” అని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ప్రిన్సిపల్ రాధికా స్పందిస్తూ,“ఫారెస్ట్ అధికారుల నుంచి అనుమతులు తీసుకున్నాం. చెట్లను ఉచితంగా నరికి తీసుకెళ్లాలని చెప్పాం” అని వివరణ ఇచ్చారు. అయితే దీనిపై పట్టణ ప్రజలు, పర్యావరణ ప్రేమికులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. “ప్రభుత్వ ఆస్తిలోని చెట్లపై వ్యక్తిగతంగా దానం చేసే హక్కు ఎవరిది? సొత్తు ఎవరిది, నిర్ణయం ఎవరిది?” అంటూ ప్రశ్నలు సంధిస్తున్నారు.ప్రతి సంవత్సరం ప్రభుత్వాలు పచ్చదనం పెంపుదలకు కోట్లాది రూపాయలు ఖర్చు చేసి మొక్కలు నాటుతుంటే, అదే ప్రభుత్వ కళాశాల ఆవరణలో చెట్లను నరికివేయడం తీవ్ర విరుద్ధ చర్యగా విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఇది పర్యావరణానికి మాత్రమే కాదు, బాలికల ఆరోగ్యానికి కూడా తీవ్ర హానికరమని వారు హెచ్చరిస్తున్నారు.ఈ ఘటనపై ఉన్నత విద్యాశాఖ, అటవీ శాఖ అధికారులు ఎలా స్పందిస్తారో, బాధ్యులపై చర్యలు ఉంటాయా లేదా అన్న దానిపై పట్టణ ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సంఘటన పర్యావరణ పరిరక్షణపై ప్రభుత్వ విధానాల అమలుపై కూడా గంభీరమైన ప్రశ్నలు లేవనెత్తుతోంది.



## 108 అంబులెన్స్ తనిఖీ

**చిన్నంబావి.జనవరి 19(ప్రజాజ్యోతి)**



ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 108 మరియు 102 అంబులెన్సు అత్యుత్తమంగా పనిచేస్తున్నాయని ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ కె రవి.పేర్కొన్నారు.సోమవారం చిన్నంబావి మండల కేంద్రంలోని 108/102 అంబులెన్సును ఆకస్మికంగా తనిఖీ చేశారు.అంబులెన్స్ లోని వివిధ రకాల పరికరాల పనితీరు మరియు మందులను పరిశీలించడం జరిగింది.108 అంబులెన్స ద్వారా ప్రజలకు అత్యుత్తమ సేవలను అందిస్తున్నామని ప్రమాద బాధితులను ఆపదలో ఉన్న వారిని వెంటనే దగ్గర్లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్నామని పేర్కొన్నారు.102 అమ్మఒడి అంబులెన్సులు గర్భిణీ స్త్రీలు పరీక్షలు నిమిత్తం వాడుకోవాలని అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ అయిన తర్వాత తల్లి బిడ్డలను ఇంటిదగ్గర దించడానికి మరియు ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు వ్యాక్సినేషన్ కోసం అమ్మఒడి వాహనాలను వాడుకోవాలని ఆయన పేర్కొన్నారు.ప్రజలందరూ ఈ సేవలను వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎగ్జిక్యూటివ్ మెహబూబ్ ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ శ్రీధర్ పైలెట్ రాఘవేంద్ర పాల్గొన్నారు

## ఎక్సైజ్ అధికారులు తనిఖీలు

### 600 కేజీల నల్ల బెల్లం ఆటో స్వాధీనం



**కల్వకుర్తి,జనవరి 19 (ప్రజా జ్యోతి):**
కల్వకుర్తి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో అక్రమంగా నాటుసార తయారీదారులకు నల్లబెల్లం పట్టిక రవాణా చేస్తున్న వెల్దండ మండలం రాచూరు తండకు చెందిన వర్త్యావత్ శంకర్ హైదరాబాద్ కు చెందిన ఆటో డ్రైవర్ రజీయోద్దీన్ ఆటోలో రవాణా చేస్తున్న 20 బస్తాల నల్ల బెల్లం, 600 కేజీల పట్టిక, ఆటోను స్వాధీనం చేసుకొని ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటు సారా అక్రమంగా తయారు చేస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది మహేష్,బిక్షపతి, నార్య తదితరులు ఉన్నారు.

## శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం

**కల్వకుర్తి,జనవరి 19 (ప్రజా జ్యోతి):**
కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామం లో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈనెల 24 నుండి 26 తారీకు వరకు జరగనున్న బ్రహ్మోత్సవాలకు రావాలని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి హైదరాబాదులోని వారి నివాసంలో చెన్నకేశవ ఆలయ కమిటీ అధ్యక్షులు సామ సత్యపాలు, మరియు ఉత్సవ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రికను అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి వస్తానని చెప్పారు. వారి వెంట మేకల చెన్నయ్య, వార్డు సభ్యులు బాలరాజ్, మేకల కుమార్, మేకల స్వామి, ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.

